## ఇంకా అండమాన్‌లోనే సూర్య 44 టీం..
# షూటింగ్ వివరాలివే



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య వరుస సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. వీటిలో ఒకటి కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో నటిస్తోన్న సూర్య 44 . ఈ సినిమా షూటింగ్ అండమాన్ ఐలాండ్‌లో షురూ అయినట్టు తెలియజేస్తూ.. అండమాన్‌లోని పోర్ట్ బ్లెయిర్‌లో యాక్షన్‌కు ప్రిపరేషన్ అంటూ షూటింగ్ లొకేషన్ వీడియోను షేర్ చేయగా.. నెట్టింట హల్ చల్ చేస్తోంది. తాజాగా చిత్రీకరణకు సంబం ధించిన వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ అందమైన ప్రదేశంలో సూర్య, పూజాహెగ్డేపై వచ్చే రెండు పాటలను చిత్రీకరించినట్టు సమాచారం. ప్రస్తుత షెడ్యూల్ జులై మొదటి వారానికి పూర్తవుతుందని ఇన్‌సైడ్ టాక్. అనంతరం సూర్య అండ్ టీం నెక్ట్స్ షెడ్యూల్‌లో భాగంగా ఊటీకి వెళ్లనుందట. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోండగా.. పాపులర్ మలయాళ నటుడు జోజు జార్జ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీకి సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. తిరు, 24, పేటా ఫేం సినిమాటోగ్రఫర్ ఈ చిత్రానికి డీవోపీగా పనిచేస్తుండటంతో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగిపోతుంది. సూర్య 44 పీరియాడిక్ వార్ అండ్ లవ్ నేపథ్యంలో సాగనుందని ఇప్పటివరకున్న టాక్. సూర్య హోంబ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనున్న ఈ చిత్రాన్ని 2025 పొంగల్ కానుకగా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్.

## శివ కార్తికేయన్‌తో రొమాన్స్ చేయనున్న
# రష్మిక మందన్న?



కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే కమల్ నిర్మాణంలో వస్తున్న అమరన్ షూటింగ్ పూర్తి చేసుకోగా విడుదలకు సిద్ధమవుతుంది. ఇక ఈ చిత్రం అనంతరం తమిళ దిగ్గజ దర్శకుడు మురుగదాస్‌తో కలిసి ఒక సినిమా చేస్తున్నాడు. రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ విద్యుత్ జమ్మల్ విలన్‌గా నటిస్తున్నాడు. భారీ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రానుంది. అయితే ఈ సినిమా సెట్స్‌పై ఉండగానే శివకార్తికేయన్ మరో ప్రాజెక్ట్ ఒప్పుకున్నట్లు తెలుస్తుంది. శివ కార్తికేయన్‌కు డాన్ వంటి హిట్ అందించిన దర్శకుడు సీబీ చక్రవర్తితో ఎస్‌కే మరో సినిమా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ మూవీలో కథానాయికగా రష్మిక మందన్న అయితే బాగుంటుందని మేకర్స్ అనుకుంటున్నట్లు సమాచారం. మరోవైపు ప్రముఖ నటుడు ఎస్‌జె సూర్య కూడా ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్రను పోషించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. సీబీ చక్రవర్తి డాన్ చిత్రంలో కూడా ఎస్‌జె సూర్య కీలక పాత్రలో నటించాడు. దీంతో ఎస్‌జేను మళ్లీ తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# అఫీషియల్.. సికిందర్‌గా సల్మాన్ ఖాన్ బ్యాక్ టు యాక్షన్




బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం 'సికందర్' . కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా ఈ మూవీని నిర్మిస్తున్నారు. సికందర్ షూటింగ్ ముంబైలో షురూ అయినట్టు ఇప్పటికే వార్తలు వచ్చాయని తెలిసిందే. అయితే అఫీషియల్‌గా ఇవాళ ముహూర్తపు షాట్‌తో షూటింగ్ షురూ అయింది. దీనికి సంబంధించిన స్టిల్ ఒకటి నెట్టింటైవైరల్ అవుతోంది. ఇక తొలి షెడ్యూల్‌లో భాగంగా మెహబూబ్ స్టూడియోస్‌లో ఏరియల్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించనుండగా.. సల్మాన్ ఖాన్ అండ్ టీం ఈ షూట్‌లో పాల్గొననున్నారు. సికిందర్ యాక్షన్ నేడు షురూ అయింది. మీ అందరి దీవెనలు కావాలి.. అంటూ సాజిద్ నడియాడ్వాలా ట్వీట్ చేశారు.

ఈ చిత్రాన్ని 2025 ఈద్ కానుకగా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. సికిందర్‌లో సత్యరాజ్ విలన్‌గా నటించనున్నట్టు బీటౌన్ సర్కిల్ టాక్. సముద్ర మట్టానికి 33 వేల అడుగుల ఎత్తులో ఎయిర్‌క్రాఫ్ట్‌లో సల్మాన్ ఖాన్‌పై వచ్చే సన్నివేశాలు చిత్రీకరించనున్నట్టు ఇప్పటికే నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ చిత్రం 200 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నట్టు బీటౌన్ సర్కిల్ టాక్.

# 'కల్కి' హంగామా..
### ఫ్యాన్స్ సందడితో మోతెక్కిపోయిన సంధ్య థియేటర్



టాలీవుడ్‌తో పాటు వరల్డ్ వైడ్ కల్కి మేనియా మొదలైపోయింది. వరల్డ్? వైడ్?గా దాదాపు 10 వేలకుపైగా స్క్రీన్స్?లో ప్రభాస్ కల్కి సినిమాను విడుదల అయ్యింది. ఇక రెండు తెలుగు రాష్ట్రాల్లో అయితే రోజుకు ఐదు షోలతో పాటు అదనంగా బెనిఫిట్ షో ప్రదర్శనకు కూడా ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. తెల్లవారుఝామునే థియేటర్ల వద్దకు చేరి సంబరాలు చేసుకోవడం ప్రారంభించేశారు. ఈ క్రమంలోనే సినిమాకు అడ్డా అయిన ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.

బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకుంటున్నారు. పాలాభిషేకాలు చేస్తున్నారు. డీజేలతో హోరెత్తిస్తున్నారు. దీంతో 'కల్కి' సినిమాను ప్రదర్శించే థియేటర్ల దగ్గర కోలాహం నెలకొంది. సంధ్య థియేటర్‌లో ప్రభాస్ భారీ కటౌట్ ఏర్పాటు చేయగా.. ఆ కటౌట్‌ని గజమాలలతో నింపిపడేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

# కౌంట్ డౌన్ షురూ..
### రాయన్ ప్రమోషన్స్‌లో ధనుష్ టీం




బ్యాక్ టు బ్యాక్ సినిమాల అప్‌డేట్స్‌తో అభిమానులను ఖుషీ చేస్తున్న స్టార్ యాక్టర్లలో ఒకరు కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ క్రేజీయెస్ట్ సినిమా స్వీయ దర్శకత్వంలో ధనుష్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం రాయన్ . నార్త్ మద్రాస్ బ్యాక్ డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ మూవీ తెలుగు, తమిళ భాషల్లో జులై 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో బుధవారం ఎస్‌జే సూర్య, హీరో ధనుష్ పోరుకు సై అంటోన్న స్టన్నింగ్ లుక్ విడుదల చేశారు మేకర్స్. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో రాయన్ టీం ప్రమోషన్స్ మొదలుపెట్టింది. దీనికి సంబంధించిన స్టిల్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీ నుంచి థర్డ్ సింగిల్‌తోపాటు ఆడియో లాంఛ్ ఈవెంట్‌ను జులైలో నిర్వహించనున్నారు మేకర్స్. రానున్న రోజుల్లో మరిన్ని ఎక్జయిటింగ్ అనౌన్స్‌మెంట్లతో అభిమానులకు ట్రీట్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నాడు ధనుష్

ఈ చిత్రంలో అపర్ణ బాలమురళి, దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్, విష్ణువిశాల్, కాళిదాస్ జయరామన్, సందీప్ కిషన్, సెల్వ రాఘవన్ కీ రోల్స్ పోషిస్తున్నారు. డీ50వ తెరకెక్కుతున్న రాయన్ నుంచి షేర్ రషెస్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని తెలుగులో ఏసియన్ సురేశ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పీ రిలీజ్ చేయనుంది. రాయన్‌కు ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తుండగా.. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. ధనుష్ మరోవైపు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కుబేర సినిమాలో నటిస్తుండగా.. షూటింగ్‌తో బిజీగా ఉన్నాడు.

# 'కల్కి 2898 ఏడీ' రివ్యూ..
## ప్రభాస్ సైన్స్ ఫిక్షన్ మూవీ ఎలా ఉందంటే?

సినిమా: కల్కి2898ఏడి, తారాగణం: ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దీపిక పదుకొనే, దిషా పటానీ, రాజేంద్రప్రసాద్, శోభన..దర్శకుడు: నాగ్‌అశ్విన్, నిర్మాత: సి.అశ్వనీదత్, నిర్మాణం: వైజయంతీమూవీస్, పాన్‌ఇండియా స్టార్‌గా మారాక ప్రభాస్ నుంచి వచ్చిన ఏ సినిమాకీ రానంత హైప్ 'కల్కి 2898ఏడీ'కి వచ్చింది. దర్శకుడిగా నాగ్ అశ్విన్ చేసింది రెండు సినిమాలే అయినా.. రెండూ గొప్ప సినిమాలు కావడం, ప్రతిష్టాత్మక వైజయంతీమూవీస్ నుంచి వస్తున్న సినిమా కావడం, నాగ్‌అశ్విన్ ఎంచుకున్న కథ కావడం.. అన్నింటినీ మించి అమితాబ్, కమల్ లాంటి ఆలిండియా సూపర్‌స్టార్లు ఇందులో భాగం కావడం.. ఇవన్నీ ఈ సినిమా హైప్‌కి గల కారణాలు కావచ్చు. సినిమా ప్రమోషన్ విషయంలో కూడా వినూత్న పద్ధతుల్ని అనుసరించారు చిత్రయూనిట్. దాంతో సినిమాను ఎప్పుడు థియేటర్లో ఎక్స్‌పీరియన్స్ చేద్దామా? అని ప్రేక్షకులు ఆతృతగా ఎదురు చూశారు. ఆ ప్రభావం వసూళ్లపై తప్పనిసరిగా ఉంటుందని చెప్పొచ్చు. 600కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 800కోట్ల బిజినెస్ చేసింది. మరి అందరి అంచనాలను 'కల్కి 2898ఏడీ' అందుకున్నాడా? ఊహించినట్టే విజువల్ వండర్‌గా సినిమా ఉందా? ఈ ప్రశ్నలకు సమాధానం కావాలంటే ముందు కథలోకెళ్లాలి. కథజి 6వేల సంవత్సరాల క్రితం జరిగిన కురుక్షేత్ర సంగ్రామం చివరి అంకం నుంచి ఈ కథ మొదలవుతుంది. బ్రహ్మాస్త్ర ప్రయోగంతో ఉత్తర గర్భాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించాడు అశ్వత్థామ(అమితాబ్). కానీ కృష్ణపరమాత్మ బ్రహ్మాస్త్రానికి అడ్డుపడి అపాండవం జరగకుండా అడ్డుకున్నాడు. ఈ దుశ్చర్యకు పాల్పడ్డ అశ్వత్థామను 'మానని గాయాలతో ఇలా చావులేకుండా పడివుండు' అని శపించాడు. అశ్వత్థామ శాపవిమోచనం అడగ్గా.. 'ఉత్తర గర్భంలోని బిడ్డను చంపడానికి ప్రయత్నించి పాపం మూటగట్టుకున్న నువ్వు.. నా వచ్చే అవతారంలో తల్లి గర్భంలో ఉన్న నన్ను కాపాడి పుణ్యాన్ని మూటగట్టుకుంటావ్.. అప్పుడే నీకు శాపవిమోచనం' అని కృష్ణుడు చెప్పాడు. ఇది జరిగిన ఆరువేల సంవత్సరాల తర్వాత అసలు కథ మొదలైంది. అది 2898వ సంవత్సరం. కలి ప్రభావంతో ప్రపంచం దాదాపుగా నిర్వీర్యమైపోయింది. లక్షలకోట్ల జీవరాసులతో, పంచభూతాత్మకమైన భూమి కళావిహీనం అయ్యింది. వనరులన్నీ నిండుకున్నాయి. నదులన్నీ ఇంకిపోయాయి. ఇక భూమిపై మిగిలింది మూడే ప్రాంతాలు. కాశీ, శంబల, కాంప్లెక్స్. తిరగబడ్డ పిరమిడ్ ఆకృతిలో ఉండే కాంప్లెక్స్.. భూసారాన్నంతటినీ పీల్చి తనలో నిక్షిప్తం చేసుకుంది. దాంతో సకలసౌకర్యాలు, సంపద కాంప్లెక్స్



పరమయ్యాయి. కాంప్లెక్స్ ఆధిపత్యంపై శంబల వాసులు నిరంతరం పోరాటం చేస్తూనే ఉన్నారు. ఇక కాశీవాసులైతే ఎలాగైనా కాంప్లెక్స్‌లో చోటు కోసం ప్రయత్నిస్తున్నారు. వారిలో భైరవ(ప్రభాస్) ఒకడు. ఎలాగైనా యూనిట్స్(డబ్బు) సంపాదించి, కాంప్లెక్స్‌లో చోటు సంపాదించడం భైరవ లక్ష్యం. దానికోసం తప్పులు కూడా చేస్తుంటాడు. ఇక కాంప్లెక్స్‌ని పాలించే రాజు సుప్రీం యాస్కిన్(కమల్‌హాసన్). భయంకరమైన నరరూపరాక్షసుడు. అతని వయసు 200ఏళ్లు. తన రాజ్యంలో స్త్రీలు గర్భం దాల్చడం నిషిద్ధం. మరోవైపు పరమాత్మ రాకకోసం అశ్వత్థామ కాశీలోని ఓ భూగర్భ దేవాలయంలో ఎదురుచూస్తున్నాడు. అలాంటి పరిస్థితుల్లో తన ప్రమేయం లేకుండా సుమతి(దీపిక పదుకొనే) అనే అమ్మాయి గర్భం దాల్చింది. ఆ గర్భంలో ఉన్నది సాక్షాత్ శ్రీమన్నారాయణుడి అవతారమైన కల్కి. కల్కి గర్భంలోకి ప్రవేశించగానే.. భూమిపై ఊహించని మార్పులు సంభవిస్తుంటాయి. అప్పటికే భూగర్భంలో దొరికిన అర్జునుడి గాండీవం యాక్టివేట్ అయ్యింది. పరమాత్మ ఆవిర్భావాన్ని ముందే గమనించిన అశ్వత్థామ జనారణ్యంలోకి అడుగుపెట్టాడు. జరుగుతున్న శకునాలను గమనించిన కాంప్లెక్స్ దానికి కారణమైన సుమతి గర్భస్థశిశువును చంపడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఆ తల్లి గర్భంలోని దేవదేవుడ్ని అశ్వత్థామ కాపాడగలిగాడా? యూనిట్స్ సంపాదించి కాంప్లెక్స్‌లో స్థానం సంపాదించాలనే భైరవ కోరిక నిజమైందా? అసలు 'కల్కి' అవరించాడా? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ. విశ్లేషణజితెలుగు సినిమా చరిత్రలో వచ్చిన వినూత్న ప్రయోగం ఇది. మూడు గంటలపాటు ప్రేక్షకుడికి హాలీవుడ్ సినిమాను చూస్తున్న ఎక్స్‌పీరియన్స్‌ని అందించాడు దర్శకుడు నాగ్‌అశ్విన్. వందల సంవత్సరాల తర్వాత టెక్నాలజీని తెరపై చూపిస్తూ.. మరోవైపు మన పురాణాల్లోని పాత్రల్ని ఈ కథలో ఇన్వాల్వ్ చేస్తూ ఓ కొత్త అనుభూతిని అందించాడు. 'కల్కి 2898ఏడీ' చూస్తుంటే తెలుగు సినిమా చూస్తున్నంట్టుండదు. హాలీవుడ్ సినిమా చేస్తున్న ఫీలింగే కలుగుతుంది. అంత గొప్ప టెక్నాలజీని ఇందులో చూడొచ్చు. సినిమా చూస్తున్నతసేపు 'అవేంజర్స్', 'అవతార్ 'టెర్మినేటర్' సినిమాలు గుర్తొస్తాయి. ఆ స్థాయి సాంకేతికత ఇందులో చూడొచ్చు. అయితే.. హాలీవుడ్ సినిమాను ప్రేరణగా తీసుకొని భారతీయ సినిమా తీయడం తప్పుకాదు. భారతీయ కథతో హాలీవుడ్ సినిమా తీయడం తప్పు. అలా చేయాలన్నా సంస్కృతి సహకరించదు. 'కల్కి' సినిమా విషయంలో అదే జరిగింది. పైగా ఈ కథ రెండు భాగాలుగా చెప్పేది కాదనేది పలువురి అభిప్రాయం. కేవలం రెండు భాగాలుగా చేయడానికే అవసరంలేని కథనాన్ని, అసంబద్ధమైన సన్నివేశాలను చొప్పించారని పలువురు అభిప్రయపడుతున్నారు. దీనివల్ల సినిమా కాస్త ల్యాగ్ అనిపిస్తుంది. ముఖ్యంగా ప్రథమార్థమంతా హాలీ వుడ్ తరహా భారీతనాన్ని చూపించుకోడానికే సరిపోయింది. దానికితోడు భైరవ కామెడీ సీన్స్ పంటికింద రాళ్లలా అనిపిస్తాయి.

# 'కల్కి' సినిమాలో మెరిసిన తారలు వీరే



'టాలీవుడ్‌తో పాటు దేశమంతా ప్రస్తుతం కల్కి ఫీవర్ నడుస్తున్న విషయం తెలిసిందే. ప్రభాస్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించాడు. భారీ అంచనాల నడుమ గు రు వా రం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రంకు పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో భారీ ఓపెనింగ్స్ రాబడుతున్నది. దీంతో ప్రభాస్? ఫ్యాన్స్?తో పాటు ప్రేక్షకులు సైతం ఈ సినిమా చూసేందుకు బారులుతీరున్నారు. అయితే ఈ సినిమాలో బాలీవుడ్ నుంచే కాకుం డా అన్ని ఇండస్ట్రీల నుంచి నటులు అతిథి పాత్రల్లో మెరిశారు. ఈ సినిమాలో ప్రభాస్, దీపికా పదుకోణె, కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్, దిశా పటాని, రాజేంద్ర ప్రసాద్, శోభన తదితరులు ముఖ్యపాత్రల్లో నటించగా మిగిలిన స్టార్ నటులు అతిథి పాత్రల్లో మెరిశారు. ఇక ఈ నటులు ఎవరనేది చూసుకుంటే.. టాలీవుడ్ స్టార్ నటుడు విజయ్ దేవరకొండ అర్జునుడి పాత్రలో మెరవగా.. మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ ఒక యో ధుడి పాత్రలో కనిపించాడు. ఇంకా వీళ్లే కాకుండా సీతారామం భామ మృణాల్ ఠాకూర్, మలయాళ నటి అన్నా బెన్, హాస్య నటుడు బ్రహ్మానందం, టాలీవుడ్ దర్శకులు ఆర్జీవీ, రాజమౌళి, జాతి రత్నాలు దర్శకుడు కేవీ అనుదీప్, ఫరియా అబ్దుల్లా, అవసరాల శ్రీనివాస్ తదితరులు ఇందులో నటించారు.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana. RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com